సాక్షి ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం | 29 | సెప్టెంబర్ | 2024



నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి: ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న నిత్యాన్నదానానికి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌కు చెందిన చెందిన శివరామరాజు కుటుంబం రూ.1,00,116 విరాళాన్ని అందజేసింది.



నృత్య నీరాజనం

విజయవాడ కల్చరల్: మహాకవి జాషువా జయంతి సందర్భంగా విజయవాడ ఎంబీవీ కేంద్రంలో పలువురు కళాకారులు నృత్య నీరాజనం ఇచ్చారు.



పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 24890 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా దిగువకు 16000 క్యూసెక్కులు వదులుతున్నారు.

బాబుది నీచ రాజకీయం

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

కలియుగ వైకుంఠంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిని భావిస్తారు. అంతటి ప్రాశస్త్యమున్న ఆలయంలో శ్రీవారికి సమర్పించే లడ్డూ ప్రసాదాన్ని స్వీకరించి ఆ గోవిందుడిని మరోసారి దర్శించుకున్నంత అనుభూతికి లోనవుతుంటారు భక్తులు. ఎంతో భక్తితో స్వీకరించే లడ్డూల తయారీలో జంతువుల కొవ్వును గతంలో వినియోగించారంటూ సీఎం చంద్రబాబు అసత్య ఆరోపణలు చేశారు. లడ్డూ ప్రసాదం విశిష్టతను, టీటీడీ ఖ్యాతిని మంట గలిపిన చంద్రబాబు పాపాల ప్రక్షాళనకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నీచ రాజకీయాలపై ధర్మాగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు, డెప్యూటీ సీఎం పవన్‌కు, కూటమిలో ఇతర నేతలకు ఆ శ్రీనివాసుడు సద్బుద్ధి ప్రసాదించాలని వైఎస్సార్ సీపీ నేతలు కోరారు.



లబ్బీపేట వేంకటేశ్వర స్వామి గుడి ప్రాంగణంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, ఇతర నేతలు

- వైఎస్సార్ సీపీ ధర్మాగ్రహం
- చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకోలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సీఎం చంద్రబాబు నీచ రాజకీయంపై వైఎస్సార్ సీపీ ధర్మాగ్రహం వ్యక్తం చేసింది. టీటీడీ పవిత్రను శ్రీవారి ప్రసాదం విశిష్టతను, పేరు ప్రఖ్యాతలను మంటగలిపిన సీఎం చంద్రబాబు పాపాల ప్రక్షాళనకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు పాపాలను ప్రక్షాళన చేద్దాం, వేంకటేశ్వర స్వామి ప్రతిష్టను అపవిత్రం చేస్తున్న చంద్రబాబు డౌన్ డౌన్, శ్రీవారి లడ్డూపై అసత్య ప్రచారం చేస్తున్న చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ మాట్లాడుతూ నీచ రాజకీయాలు చంద్రబాబు, టీడీపీ పార్టీకే చెల్లుబాటు అవుతాయన్నారు. దేవుడి ప్రసాదాన్ని కూడా రాజకీయాలకు వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల ప్రతిష్టను దెబ్బతీశారన్నారు. దుర్మార్గ రాజకీయాలు చేస్తున్న చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు.

విజయవాడ ఈస్ట్‌లో..

విజయవాడ ఈస్ట్‌లోని లబ్బీపేట శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, నేతలు పోతిన మహేష్, కొండారెడ్డి, తంగిరాల రామిరెడ్డి, నాయకులు ఆళ్ల చెల్లారావు తదితరులు పాల్గొన్నారు.


విజయవాడ వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పార్టీ పశ్చిమ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి తదితరులు

పశ్చిమలో..

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, పొలిటికల్ ఎడ్వైజరీ కమిటీ సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం (కొత్తగుళ్లు)లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీవారి లడ్డూపై విష ప్రచారం చేసిన వారికి ఈ జన్మలోనే శిక్ష తప్పదన్నారు. కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, పోతిన మహేష్, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సెంట్రల్‌లో..

విజయవాడ సెంట్రల్‌లోని సత్యనారాయణపురం దాసాంజనేయ స్వామి ఆలయంలో నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ హిందూ ధర్మంపై మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబుకు లేదన్నారు. పుష్కరాల సమయంలో నలభై గుడులు కూల్చారన్నారు. బూట్లు వేసుకుని దేవుడికి పూజలు చేశారని గుర్తు చేశారు.

తిరువూరులో...

తిరువూరు శ్రీ వెంకటాచల స్వామి ఆలయంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాసు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలవరంలో...

మైలవరం నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో పార్టీ నాయకులు మేడపాటి నాగిరెడ్డి, జి కొండూరులో ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

నందిగామలో..


పూజల అనంతరం పార్టీ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ శ్రీరామలింగేశ్వర దేవాలయంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.


పేటలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న తన్నీరు నాగేశ్వరరావు, పార్టీ నేతలు


తిరువూరు వెంకటాచలస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న స్వామిదాసు, నాయకులు

జగ్గయ్యపేటలో..

జగ్గయ్యపేట పట్టణంలోని కొత్త వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

సామాజిక రుగ్మతలపై పోరాడిన జాషువా



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సామాజిక రుగ్మతలను ఎదిరించి పోరాడిన విశ్వనరుడు గుర్రం జాషువా అని, ఆయన సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యాన శనివారం కవికోకిల గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత జాషువా చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ ఎంపిక చేసిన కర్రి సంజీవ రావు(శిఖామణి), దుగ్గినపల్లి ఎజ్రా శాస్త్రి, టి.వరప్రసాద్, పి.రమణయ్యలకు గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం -2024 ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఒక్కో పురస్కార గ్రహీతకు జ్ఞాపికతో పాటు రూ.50 వేల చెక్కును ప్రభుత్వం తరఫున మంత్రి అందించారు. ఈ సందర్భంగా కవి సంచిక మాసపత్రిక 50వ సంచికను ఆవిష్కరించారు. కలెక్టర్ డాక్టర్ జి.సృజన, యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి వాడ్రేవు వినయ్ చంద్, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకుడు ఎ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ద్వారకా తిరుమలకు ఏఈవో రమేష్‌బాబు బదిలీ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో ఏఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్.రమేష్‌బాబును ద్వారకా తిరుమలకు బదిలీ చేస్తూ దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. దేవస్థానంలో ఏఈవోల బదిలీలు రెండుకు చేరాయి. ఇటీవల ప్రభుత్వం దేవస్థాన ఏఈవో వెంకటరెడ్డిని బదిలీ చేసింది. ఆలయంలో మొత్తం ఐదుగురు ఏఈవోలు విధులు నిర్వహిస్తుండగా దసరా ఉత్సవాలకు మరో నాలుగు రోజుల ముందుగా ఇద్దరు ఏఈవోల బదిలీలు దుర్గగుడిలో చర్చనీయాంశంగా మారాయి.

ఈవీఎంల గోడౌన్ వద్ద అప్రమత్తం



భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ డాక్టర్ సృజన శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. గోడౌన్‌కు వేసి ఉన్న సీలు, ఈవీఎంల రక్షణ ఏర్పాట్లను తనిఖీ చేశారు. అనంతరం గోడౌన్ పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ ఈవీఎంల గోడౌన్ వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ఈవీఎంలు, వీవీప్యాట్స్, గోడౌన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో గట్టి నిఘా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ట్యాలీలో ఉచిత శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఉమ్మడి కృష్ణాజిల్లాలోని నిరుద్యోగ యువతకు అకౌంట్స్ ట్యాలీ కోర్సులో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి అధికారి దేవరపల్లి విక్టర్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కానూరులోని ఫెడరల్ స్కిల్ అకాడమీలో తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామని తెలిపారు. 18 నుంచి 35 ఏళ్లలోపు ఉండి ఇంటర్, డిగ్రీ, బీటెక్ (పాస్ లేదా ఫెయిల్) అభ్యర్థులు శిక్షణ పొందడానికి అర్హులని తెలిపారు. ఆసక్తిఉన్నవారు అక్టోబర్ 3వ తేదీలోపు కానూరు తులసీనగర్‌లోని ఫెడరల్ స్కిల్ అకాడమీకి విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో వెళ్లి పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 87146 92749, 87146 92748 నంబర్లలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

శరన్నవరాత్రులకు సిద్ధం

- ఘాట్ల శుభ్రతకు 1400 మంది వీఎంసీ కార్మికులు
- 8 ప్రాంతాల్లో తాత్కాలిక టాయిలెట్లు
- 25 ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఏర్పాట్లు
- ఆరు ప్రాంతాల్లో క్లోక్‌రూం, చెప్పుల స్టాండ్లు


దసరా ఉత్సవాలకు ఇంద్రకీలాద్రి వద్ద ఏర్పాటుచేస్తున్న క్యూలైన్లు

పటమట(విజయవాడతూర్పు): శ్రీ దేవి శరన్నవరాత్రులకు వీఎంసీ కూడా సిద్ధమైంది. అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు జరిగే ఉత్సవాలకు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వీఎంసీ ప్రజారోగ్య విభాగం పారిశుద్ధ్య నిర్వహణ చేస్తుండగా, ఎస్టేట్ విభాగం క్లోక్‌రూం, చెప్పుల స్టాండ్, ఇంజినీరింగ్ విభాగం తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ చేపట్టారు. దసరా ఉత్సవాలతోపాటు ప్రారంభానికి ఒక రోజు ముందు, ముగింపు తర్వాత మరో రెండు రోజులు దుర్గగుడి పరిసర ప్రాంతాల్లో వీఎంసీ వసతులను సమకూరుస్తుంది. ఇక్కడ ఎటువంటి సమస్య తలెత్తినా వీఎంసీ 8181960909 నంబర్‌కు వాట్సాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని వీఎంసీ అధికారులు సూచించారు.

నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ

అక్టోబర్ 2 నుంచి 15వ తేదీ వరకు వీఎంసీ ప్రజారోగ్య విభాగం పారిశుద్ధ్య నిర్వహణ చేపడుతుంది. ఘాట్ల శుభ్రం, వ్యర్థాల తరలింపు, రోడ్లు, క్యూలైన్ల శుభ్రతకు, దుర్గగుడి ఘాట్ ఓం మలుపు వరకు వీఎంసీనే పారిశుద్ధ్య నిర్వహణ చేపడుతుంది. దీనికి 1400 మంది కార్మికులను మూడు షిఫ్టుల్లో విధులు కేటాయించారు. నగరంలోని 32 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఆరుగురు శానిటరీ సూపర్‌వైజర్లతోపాటు ముగ్గురు అసిస్టెంట్ మెడికల్ అధికారులు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. కృష్ణవేణి ఘాట్‌లో కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేయగా, వ్యర్థాల తరలింపునకు 30 వాహనాలు ఏర్పాటు చేశారు. తాగునీటి సరఫరా, క్లోక్‌రూంలు, క్యూలైన్లలో భక్తుల నుంచి వచ్చే వ్యర్థాలను సేకరించడానికి 80 లీటర్ల సామర్థ్యమున్న 500 డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేశారు.

తాత్కాలిక మరుగుదొడ్లు

ఉత్సవాలు జరిగే 8 ప్రాంతాల్లో తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాట్లు చేసింది. వీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న హోర్డింగ్ ఏరియాలో, పండిట్ నెహ్రూ బస్టాండ్ ఎదురుగా, రాజీవ్‌గాంధీ పార్కు వెంబడి, కృష్ణవేణి ఘాట్లలో, టీటీడీ పార్కింగ్ స్థలంలో, పున్నమి ఘాట్ పార్కింగ్ ఏరియా, కెనాల్ రోడ్డు, భవానీ ఘాట్‌లో 12 రోజుల పాటు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. నిరంతరం నీటి సరఫరా, జరగాలని, వ్యర్థ నీరు ఎప్పటికప్పుడు పారేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

తాగునీటి సరఫరా

భక్తుల దాహార్తి తీర్చడానికి 25 ప్రాంతాల్లో 500 ఎంఎల్ తాగునీటి సీసాలను వీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అందించనుంది. ఉత్సవాల్లో 24 గంటలూ మూడు షిఫ్టుల్లో 90 మంది సిబ్బంది భక్తులకు తాగునీటి బాటిల్స్‌ను అందిస్తారు. ఇందుకు వీఎంసీ 32 లక్షల తాగునీటి బాటిల్స్‌ను ఏర్పాటు చేసింది.

చెప్పుల స్టాండ్, క్లోక్‌రూం

ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం వారి వస్తువులు, లగేజీ, చెప్పులు పెట్టుకునేందుకు వీఎంసీ ఎస్టేట్స్ విభాగం ఆరు ప్రాంతాల్లో క్లోక్ రూం-చెప్పుల స్టాండ్‌ను ఏర్పాటు చేసింది. ఇందుకుగాను 30 కౌంటర్లను ఏర్పాటు చేసింది. అత్యధికంగా రథం సెంటర్ వద్ద 10 కౌంటర్లు, సీతమ్మవారి పాదాల వద్ద నాలుగు కౌంటర్లు, వీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న హోర్డింగ్ ప్రాంతంలో నాలుగు, పున్నమిఘాట్ వద్ద నాలుగు, కుమ్మరిపాలెం సెంటర్, హెడ్‌వాటర్‌వర్క్స్ వద్ద నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేయగా అత్యవసరం మేరకు మొబైల్ క్లోక్‌రూం, చెప్పులస్టాండ్‌ను ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం రాజీవ్‌గాంధీ పార్కు ఎదురుగా ఉన్న సీఎస్‌జీ బంక్ వద్ద కూడా ఏర్పాటు చేశారు.

- శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అక్టోబర్ 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాల ఏర్పాట్లను దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ఎస్. సత్యనారాయణ, ఇతర అధికారులు శనివారం పరిశీలించారు. ఈవో రామారావు, డెప్యూటీ ఈవో రత్నరాజు, ఆర్‌జేసీ ఎస్‌వీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మెచ్చేలా మధ్యాహ్న మెనూ

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థులు మరింత మెచ్చేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం మెనూ రూపొందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన తెలిపారు. కొత్త మెనూ రూపకల్పనలో విద్యార్థుల అభిరుచులను కూడా పరిగణనలోకి తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం సృజన ఆధ్వర్యంలో మధ్యాహ్న బడి భోజనం కార్యక్రమంపై వర్క్‌షాప్ జరిగింది. ప్రస్తుతం అమలవుతున్న మెనూలో చేయాల్సిన మార్పులపై స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల చైర్మన్లు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, కుక్ కమ్ హెల్పర్ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ నెల 27న ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల వివరాలను విద్యాశాఖ అధికారులు వివరించారు. మొత్తం 89,713 మంది విద్యార్థులకు 78,402 మంది హాజరుకాగా, వీరిలో 90.34 శాతం మేర అంటే 70,829 మంది మధ్యాహ్న భోజనం తిన్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీ చైర్మన్ల అభిప్రాయాల ఆధారంగా నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. వర్క్‌షాప్‌లో డీఈవో యూవీ సుబ్బారావు, ఏడీ (మిడ్ డే మీల్స్) కేపీఎన్ కుమార్, న్యూట్రిషినిస్టు డా. సుష్మ, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల చైర్మన్లు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, కుక్ కమ్ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

51మందికి సచివాలయ కార్యదర్శుల నియామక పత్రాలు

మచిలీపట్నంటౌన్: సచివాలయ కార్యదర్శులుగా పరీక్షల్లో ఉత్తీర్ణులై బీకాం చదవడంతో పోస్టింగ్ నిలిచిపోయిన 51 మందికి ఉద్యోగ నియామకపత్రాలను శనివారం కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు అందజేశారు. వీరంతా బీకాం చదవడంతో అప్పట్లో ఉద్యోగ అవకాశం కుదరలేదు. వారంతా కోర్టును ఆశ్రయించారు. కోర్టు వీరికి కూడా ఉద్యోగాలను ఇవ్వాలని ఆదేశించడంతో నియామకపత్రాలు అందజేశారు.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) | SSC (Staff Selection Commission)
and All other Competitive Exams
Batches on } 5-10-2024 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

Notification Released
SSC GD CONSTABLES } 39481 VACANCIES
Last Date : 15-10-24
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on } 4-10-2024 (5 pm - 8 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com


RAILWAY RECRUITMENT BOARD
Notification Released
NTPC
UNDER GRADUATES 3445 VACANCIES LAST DATE : 20-10-24
GRADUATES 8113 VACANCIES LAST DATE : 13-10-24
17-10-2024 (1.30 pm - 4.30 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com


• నిమజ్జన కోలాహలం


నగరంలోని విద్యాధరపురంలో ఏర్పాటుచేసిన 72 అడుగుల మట్టి వినాయక విగ్రహ నిమజ్జనం శనివారం కోలాహలంగా సాగింది. 21 రోజులు పాటు విఘ్నాధిపతికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది. సాయంత్రం ప్రారంభమైన లంబోదరుడి నిమజ్జన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

దుర్గమ్మకు వెండి కంచం, గిన్నెలు


ఈఓ రామరావుకు వెండి కంచాన్ని అందజేస్తున్న దాతలు


తీర్థపు గిన్నెలను ఆలయ ఈవోకు అందజేస్తున్న దాతలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన ఎ.విజయ్‌కుమార్ శనివారం వెండి కంచాన్ని కానుకగా సమర్పించారు. విజయ్‌కుమార్ కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. ఈఓ కె.ఎస్.రామరావును కలిసి 752 గ్రాముల వెండితో తయారు చేయించిన వెండి నగిషీ కంచాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించగా, వేద పండితులు ఆశీర్వదించారు. దాతలకు అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

- కనకదుర్గమ్మకు విజయవాడకు చెందిన భక్తులు శనివారం నాలుగు తీర్థపు గిన్నెలు, నాలుగు ఉద్ధరిణిలను కానుకగా సమర్పించారు. విజయవాడ గవర్నర్‌పేటకు చెందిన వాగిచర్ల శ్రీనివాస్, సునీత దంపతులు శనివారం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఈవో కె.ఎస్.రామరావును కలిసి సుమారు రెండు కిలోల వెండితో తయారు చేయించిన నాలుగు తీర్థపు గిన్నెలను దేవస్థానానికి కానుకగా సమర్పించారు. దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

SAKSHI
SAKSHI DIGITAL
పదవీ విరమణ శుభాకాంక్షలు


పద్మ ఆర్కేడ్ బిల్డింగ్, మలబార్ గోల్డ్ ఎదురు రోడ్, రుక్మిణి రైస్‌మిల్ రోడ్, లబ్బీపేట, విజయవాడ
ఫోన్స్ : 99122 25442, 99516 02865
15%
విజయవాడ, 1 టౌన్ భవానీపురం - 9010210386
2 టౌన్, గాంధీనగర్ - 9010201611
మొగల్రాజపురం బందరు రోడ్డు - 9010131135
పటమట పెనమలూరు - 9912220539
ఉయ్యూరు - 9010577706
అవనిగడ్డ - 7995566983
గుడివాడ - 9951602865
పెడన - 9912220543
నూజివీడు - 9912220544
గన్నవరం - 9010210382
మైలవరం - 9010223734
నందిగామ - 7995092114
జగ్గయ్యపేట - 9912220547
మచిలీపట్నం - 9912220543
కైకలూరు - 9951602985
తిరువూరు - 9951020399

క్లుప్తంగా

నేడు అవనిగడ్డలో జిల్లా రచయితల మహాసభలు

అవనిగడ్డ: స్థానిక గాంధీక్షేత్రంలో ఆదివారం కృష్ణాజిల్లా రచయితల 16వ మహాసభలు నిర్వహించనున్నట్టు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, జీవీ పూర్ణచంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జలవిపత్తులతో రాష్ట్రం కకావికలమైన నేపథ్యంలో ప్రకృతి వైపరిత్యాలు– పర్యవరణ పరిరక్షణ– రచయితల పాత్ర అనేఅంశంపై 50మంది కవులతో ప్రత్యేక కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వివరించారు. జలవనరుల నిపుణులు, సాహితీవేత్తలు టి.శోభనాద్రి, అక్కినేని భవానీప్రసాద్, సరికొండ నరసింహరాజుతోపాటు అనేకమంది సాహితీవేత్తలు పాల్గొంటారని తెలిపారు.

ఏడుగురికి సాహితీ పురస్కారాలు:
కృష్ణాజిల్లా రచయితల సంఘం తరుపున ఏటా ఇచ్చే సాహితీపురస్కారాలను ఈ ఏడాది ఆచార్య అప్పాజోస్యుల సూర్యనారాయణ, బండ్ల మాధవరావు, పెనుకొండ లక్ష్మీనారాయణ, రావులపాటి సీతారాం, మారుతీపౌరోహితం, ఎస్వీ రమణయ్య, స్వాతి శ్రీపాదకు అందించనున్నట్లు సుబ్బారావు తెలిపారు. రచయితలు, కవులు, సాహితీవేత్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

స్కేట్ గేమ్స్‌లో సత్తాచాటిన చేబోయిన ఆర్యాణి



మధురానగర్(విజయవాడసెంట్రల్): నగరానికి చెందిన చేబోయిన ఆర్యాణి ఇటలీలో ఈనెల 16నుంచి 22వతేదీ వరకు నిర్వహించిన వరల్డ్ స్కేట్ గేమ్స్‌లో సత్తాచాటి రోలర్ డెర్బీ విభాగం టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించటంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోటీలక దేశంలోని ఆయా ప్రాంతాల నుంచి 15మంది క్రీడాకారులు హాజరుకాగా, రాష్ట్రం నుంచి ఆర్యాణి ఒక్కరే ప్రాతినిధ్యం వహించారు. ఆర్యాణి ప్రతిభతో ఇండియా చైనాను ఓడించి కాంస్యం కైవసం చేసుకుంది. ఇప్పటివరకు జరిగిన వరల్డ్ స్కేట్ గేమ్స్‌లో ఇదే మొదటి పతకం కావడం విశేషం. తనతండ్రి, రిఫరీ ఇన్‌రోలర్ డెర్బీ, నేషనల్ కోచ్ సి.శివ పరమేశ్వరరావు శిక్షణలో ఆర్యాణి శిక్షణ పొందుతున్నారు. ఇటలీ నుంచి నగరానికి వచ్చిన ఆర్యాణిని దావుబుచ్చయ్యకాలనీ లచన్‌ఇన్‌ఫ్రా ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. తమప్రాంతానికి చెందిన ఆర్యాణి ప్రపంచస్థాయిలో పతకం సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు.

పరిహారం ఇవ్వాలంటూ రైతుల ఆందోళన

కృత్తివెన్ను: ఇటీవల కురిసిన అధికవర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టపరిహారం లెక్కింపుల్లో తమకు తీవ్రఅన్యాయం చేశారని, బాధితుల జాబితాలో తమపేర్లు లేకుండా చేశారంటూ కృత్తివెన్ను మండలం నీలిపూడిలో రైతులు శనివారం గ్రామసచివాలయం వద్ద ఆందోళన చేశారు. సచివాలయ కార్యదర్శి నిరూషాను ప్రశ్నించడంతో పాటు తమకు పరిహారం అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ భారీవర్షాలకు వరిచేలు నీటమునిగి తీరనినష్టం వాటిల్లిందన్నారు. గ్రామంలో మూడు వందల ఎకరాలకు పైగా వరిసాగు దెబ్బతింటే, కేవలం 132ఎకరాల్లో మాత్రమే పంటనష్టం జరిగినట్లు బాధితుల జాబితాను ప్రకటించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తమకు తీరనినష్టం కలుగుతోందన్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరించి బాధితుల వివరాలను సచివాలయం వద్ద నోటీసుబోర్డులో ఉంచకుండా, కేవలం వారికి నచ్చిన వ్యక్తులకు మాత్రమే పంట నష్టపరిహారం అందేలా చేశారంటూ ఆగ్రహం



నీలిపూడిలో పంటనష్టపరిహారం అందించాలంటూ కార్యదర్శి నిరూషాకు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు

వ్యక్తంచేశారు. సర్పంచికి సైతం పంటనష్టం జాబితాను చూపించకుండా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారంటూ ఆవేదన వ్యక్తంచేశారు. రీఎన్యుమరేషన్ ప్రక్రియ చేపట్టి తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. నిరసన వ్యక్తంచేసిన వారిలో గ్రామసర్పంచ్ పాశం కృష్ణ, రైతులు నాగమల్లేశ్వరరావు, ఆదిశేషారావు, ఆర్.శ్రీనివాసరావు, నవీన్‌కుమార్, నాగేశ్వరరావు, సాంబశివరావు, నానిబాబు, చినసుబ్బారావు, శ్రీనివాసరావు, రాఘవయ్య పాల్గొన్నారు. పంట నష్టం బాధితుల జాబితాలో అవకతవకలపై వ్యవసాయాధికారి జెన్నిని 'సాక్షి' వివరణ కోరగా కొందరి పేర్లు గల్లంతయినట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ విషయంపై విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని వివరించారు.

పరిహారం అందలేదు..



నేను ఎకరం పొలం కౌలుకు చేస్తున్నాను. ఇటీవల కురిసిన వర్షాలకు నా చేనంతా నీటమునిగి పాడైపోయింది. ప్రభుత్వం అందించే నష్టపరిహారం జాబితాలో నాపేరులేదు. పరిహారం అందించి మాకు న్యాయం చేయాలి.

– శ్రవణం రామయ్య, కౌలురైతు, నీలిపూడి

పదెకరాల పంట దెబ్బతింది...



నేను పది ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాను. భారీ వర్షాలకు చేనంతా పంటలు దెబ్బతిన్నాయి. పంటనష్టపరిహారం జాబితాలో నేను కౌలుకు చేస్తున్న భూముల వివరాలు లేవు. ప్రభుత్వం స్పందించి పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

– పుప్పాల వెంకటేశ్వరరావు, కౌలురైతు, నీలిపూడి

ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతి కౌన్సెలింగ్

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉపాధ్యాయులకు శనివారం ఉద్యోగోన్నతి కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్పొరేషన్, మునిసిపాల్టీల పరిధిలోని పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్, హిందీ ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు. డీఈఓ తాహెరా సుల్తానా వీరికి నియామకపత్రాలను అందజేశారు. 19మంది స్కూల్ అసిస్టెంట్లు, ఐదు గురు హిందీ ఉపాధ్యాయులకు ఈకౌన్సెలింగ్‌లో నియామకపత్రాలను అందజేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ జె.అజీజ్, సూపరింటెండెంట్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.



నియామకపత్రాన్ని అందజేస్తున్న డీఈవో తాహెరాసుల్తానా

కేజీబీవీల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో (కేజీబీవీ) ఖాళీగా ఉన్న బోధనాసిబ్బంది పోస్టులకు అర్హులైన మహిళా అభ్యరులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్ట్ సమన్వయకర్త జి.మహేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులు–2, అకౌంటెంట్–1 పోస్టులకు దరఖాస్తుచేసుకోవాలన్నారు. 18నుంచి 42ఏళ్లలోపు వయస్సుగల వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబరు పదోతేదీలోగా ఏపీకేజీబీవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన భవానీపురం పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు భవానిపురం ఔట్‌ఏజెన్సీకి చెందిన కె.మహేష్(41) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి మద్యం అలవాటు ఉంది. శుక్రవారం రాత్రి 7గంటల సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. భార్య, పిల్లలు మద్యం సేవించవద్దని అతన్ని మందలించడంతో బయటకు వెళ్లి మళ్లీ మద్యం సేవించి వచ్చి భార్య, పిల్లలతో గొడవపడ్డాడు. ఆ తర్వాత నిద్రపోయిన అతను శనివారం తెల్లవారుజామున నిద్రలేపుతుంటూ లేవలేదు. ఎటువంటి కదలిక లేకపోవడంతో కుటుంబసభ్యులు అతన్ని 108 సహాయంతో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయంపై మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. గుండెపోటు, మరే ఇతర కారణాలతో తనభర్త మృతిచెంది ఉంటాడని ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో ఢీకొని వ్యక్తి మృతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఆటో ఢీకొనడంతో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన ఐదో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఒకటో సెక్టార్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు..రాణిగారితోట ఆంటోనీ మాస్టార్ వీధికి చెందిన కడియాల కనకారావు(50) కూలీ పనులు చేసుకుంటూ ఒంటరిగా నివసిస్తున్నాడు. ఈనెల 23వ తేదీ ఉదయం ఆరుగంటల సమయంలో అతను పని నిమిత్తం సారంగం నుంచి ఎం హోటల్ వైపు ఫీడర్‌రోడ్డు గుండా నడుచుకుంటూ వెళ్తున్నాడు. అదే సమయంలో అటు వైపుగా వెళ్తున్న రాణిగారితోటకు చెందిన ఆటో అతనిని ఢీకొట్టి వెళ్లిపోయింది. తీవ్ర గాయాలపాలై రోడ్డు పక్కన పడిఉన్న కనకారావును స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. కనకరావును మృతికి కారణమైన ఆటోడ్రైవర్ నరసింహారావు అదుపులోకి తీసుకున్న పోలీసులు ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భవన నిర్మాణ కార్మికుడు మృతి



కంకిపాడు: భవనంపై నుంచి పడిపోవడంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటనపై స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం రాత్రి కేసు నమోదైంది. ఎస్ఐ డి.సందీప్ కథనం మేరకు.. మండలంలోని ఈడుపుగల్లులోగల చెరువు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న భవనం వద్ద ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన భవన నిర్మాణకార్మికుడు బాలకృష్ణ గోండ్ (40) పనిచేస్తున్నాడు. భవనం మొదటి అంతస్తు వద్ద శనివారం పరంజాలను విప్పుతూ ఉండగా ప్రమాదవశాత్తూ కాలుజారి కిందపడటంతో అతను గాయపడ్డాడు. క్షతగాత్రుడిని హుటాహుటిన సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య సీతగోండ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

ముగ్గురు నిందితులకు రిమాండ్

జి.కొండూరు: పాతకక్షల నేపథ్యంలో ఓవ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురి వ్యక్తులపై జి.కొండూరు పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు..ఎన్టీఆర్‌జిల్లా కోడూరు గ్రామానికి చెందిన కొలుసు జమలయ్యపై శుక్రవారం రాత్రి అదేగ్రామానికి చెందిన భక్కతట్ల నాగప్రవీణ్‌కుమార్ అతనిస్నేహితులు రాజులపాటి రాంబాబు, పామర్తి శివాజీలతో కలిసి హత్యాయత్నానికి ప్రయత్నించారు. ఇంట్లో ఉన్న జమలయ్యపై కర్రలు, కత్తితో దాడికి పాల్పడటంతో ఆయన రెండుచేతులకు తీవ్రగాయాలయ్యాయి. దాడిసమయంలో జమలయ్య కేకలు వేయడంతో ఇరుగుపొరుగు అక్కడికి చేరుకున్నారు. దీంతో నిందితులు పరారయ్యారు. గాయపడిన జమలయ్యను స్థానికులు మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న జి.కొండూరు ఎస్ఐ సతీష్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. బాధితుడు జమలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి రిమాండ్ చేశారు.

విజన్‌పత్రం తయారీపై వర్క్‌షాపు

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో అన్నిరకాల ఆర్థిక ఉత్పత్తుల విలువ పెరిగేలా స్వర్ణాంధ్ర–2047 విజన్ పత్రాన్ని రూపొందించేందుకు సహకారం అందించాలని కలెక్టర్ డీకె బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. జెడ్పీ కన్వెన్షన్ హాలులో విజన్ పత్రం తయారీపై వివిధవర్గాల ప్రతినిధులతో శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సాధించి 2047నాటికి 100ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందులోభాగంగా దేశం సమగ్రాభివృద్ధి సాధించడంతోపాటు ప్రపంచంలోనే మూడో అగ్రగామి ఆర్థికవ్యవస్థగా దేశాన్ని నిలపాలని కేంద్రం నిర్దేశించిందన్నారు. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. ప్రతిఒక్కరూ తమ అభిప్రాయాలను, సలహాలు, సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో స్థూల ఆదాయ ఉత్పత్తి పెంచేందుకు ఏయే రంగాల్లో ఉత్పత్తులు పెంచే అవకాశాలు ఉన్నాయి. వాటికి ఏ విధంగా చేయూత అందించాలనే అంశాలపై ఆయా ప్రజల నుంచి కలెక్టర్ అభిప్రాయాలు సేకరించారు. పెడనలోని కలంకారీ అద్దకాలకు అధునాతన ఆకృతులపై శిక్షణ ఇవ్వాలని, ముడిసరుకులు సబ్సిడీపై అందజేయాలని కలంకారీ పరిశ్రమల ప్రతినిధులు కలెక్టర్‌కు వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో సీపీవో గణేష్‌కృష్ణ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎన్.పద్మావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ డీకె బాలాజీ

అధికారులతో వీడియో కాన్ఫరెన్స్..
అక్టోబరు 1వ తేదీన పింఛన్ల పంపిణీ సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకె బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్ నుంచి క్షేత్రస్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఒకటోతేదీ ఉదయం 10 గంటల్లోపు పింఛన్ల పంపిణీ పూర్తిచేయాలని సూచించారు. జిల్లాలో ఈ–పంట నమోదు 60శాతం మాత్రమే పూర్తయ్యిందని, రెండురోజుల్లో 100శాతం పూర్తి చేయాలని, వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి జె.అరుణ పాల్గొన్నారు.

సబ్‌జైలును సందర్శించిన జిల్లా జడ్జి

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లా ప్రధానన్యాయమూర్తి అరుణసారిక శనివారం మచిలీపట్నంలోని సబ్‌జైలును సందర్శించారు. సబ్‌జైలులో ముద్దాయిలకు న్యాయపరమైన హక్కులపై అవగాహన కల్పించారు. ముద్దాయిలకు అందుతున్న న్యాయసహాయం వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు జైలులో వారికి కల్పిస్తున్న సదుపాయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి కెవీ రామకృష్ణయ్య, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీలి ముసలయ్య, జైలు సూపరింటెండెంట్ పిల్లా రమేష్, డెప్యూటీ జైలర్ బొత్స అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి అరుణసారిక

ఆలయంలో శాంతిహోమం

మోపిదేవి: స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానంలో శనివారం ఉదయం శాంతిహోమం నిర్వహించారు. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు నేతృత్వంలో వేదపండితులు శాంతిహోమం నిర్వహించినట్లు ఆలయ డీసీ తెలిపారు. ఆలయ సూపరిటెండెంట్ బొప్పన సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించగా వేదపండితులు, అర్చకస్వాములు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం..
దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల్లో 12వ రోజు శనివారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మోపిదేవి గోశాలను ఆలయ అధికారులు, ఉద్యోగులు శుభ్రం చేసి ఆవులకు పసుపు కుంకుమ అద్ది సేవించినట్లు ఆలయ డీసీ శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.



శాంతిహోమంలో పాల్గొన్న ఆలయ డీసీ శ్రీరామవరప్రసదరావు, వేదపండితులు

ఏడీబీ బృందం సందర్శన

జి.కొండూరు: రెడ్డిగూడెంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు(ఏడీబీ) బృందం శనివారం సందర్శించింది. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏడీబీ జిల్లా ప్రధాన కార్యాలయం నుంచి ఏఎఫ్ఎన్ఆర్ (వ్యవసాయం, ఆహారం, సహజ వనరులు) సెక్టార్ ఎమర్జింగ్ ఏరియా డైరెక్టర్ తకేషి యూయెడ, సీనియర్ ప్రాజెక్ట్ అనలిస్ట్ రాఘవేంద్ర, ఏడీబీ ఇండియా ఆఫీస్ నుండి ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ రౌటేలా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన బృందంలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రకతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు విభిన్న సమూహాలు ఏవిధంగా కలిసి పనిచేస్తున్నాయని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మెన్ టి.విజయ్‌కుమార్ వివరించారు. విద్యా నేపథ్యం, వ్యవసాయ అనుభవం, ప్రకృతి రైతుల జ్ఞానంపై దృష్టి సారించి, స్థిరమైన వ్యవసాయ పద్ధతులలో వారి నైపుణ్యాన్ని క్షేత్రస్థాయిలో వివరించారు. పంటల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో బయోస్టిమ్యులెంట్ల ప్రాముఖ్యత, వాటి తయారీ, వినియోగం, ఈ ప్రక్రియలో దేశీ ఆవుల కీలక పాత్రను బృందానికి తెలియజేశారు. రెడ్డిగూడెం గ్రామంలోని 2.5 ఎకరాల మామిడి, ఒక ఎకరం వరి పొలంలో ఎ గ్రేడ్ మోడల్‌గా వరిసాగు చేసిన గోగులమూడి సునీత పొలాలను కూడా ప్రతినిధి బృందం సందర్శించింది. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయంపై రైతులతో చర్చిస్తున్న ఏడీబీ బృందం

విధుల్లోకి జీజీహెచ్ పారిశుద్ధ్య కార్మికులు

మచిలీపట్నంటౌన్: స్థానిక జిల్లా సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సూపర్‌వైజర్ల మధ్య చోటు చేసుకున్న వివాదానికి శనివారంతో తెరపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఎం ఫణీంద్ర ను విధుల నుంచి తొలగించడంతో కార్మికులంతా శుక్రవారం నుంచి విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఆసుపత్రిలో పారిశుద్ధ్య సమస్య జటిలమైంది. కార్మికుల కాంట్రాక్టు సంస్థ అయిన ఫస్ట్ ఆబ్జెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకుడు బెల్లంకొండ కోటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకుడు మోదుమూడి రామారావు, సఫాయి కర్మచారి కార్మిక సంఘం నాయకుడు కుంపటి జయకర్‌బాబు పోలీసుల సమక్షంలో కార్మికులు, సూపర్‌వైజర్లతో చర్చలు జరిపారు. ఫణీంద్రను విధుల్లోకి తీసుకుని సూపర్‌వైజర్ ప్రసన్నను ప్రభుత్వ మెడికల్ కళాశాలకు బదిలీ చేసేలా నిర్ణయం తీసుకున్నారు. పోలీస్ కేసులను ఉపసంహరించుకునేలా ఒప్పందం కుదిరింది. కుదిరిన ఒప్పందాలను ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ నిరంజన్‌కుమార్‌కు నాయకులు వివరించారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు శనివారం సాయంత్రం నుంచి విధుల్లో చేరారు.



విధుల్లోకి చేరుతున్నట్లు ఆర్ఎంవో నిరంజన్‌కు తెలుపుతున్న కార్మికులు, సంఘ నాయకులు

రూ.1.50 లక్షల విలువైన బంగారం అపహరణ

పెడన: పట్టపగలు ఇంట్లోకి చొరబడి తనను గాయపరిచి బీరువాలోని బంగారు నగలు దోచుకుపోయాడంటూ ఓ మహిళా పెడన పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం మేరకు పట్టణంలోని పదో వార్డుకు చెందిన తనూజ(32) శనివారం ఉదయం పది గంటల సమయంలో వాకిట్లో ఉన్న సమయంలో ఇంట్లో అలికిడి వినిపించడంతో లోపలకు వెళ్లింది. ఓ వ్యక్తి బీరువాలోని వస్తువులను తీస్తుండగా కేకలు వేయడంతో ఆ దొంగ బ్లేడ్‌తో సదరు మహిళా చేతిపై గాయాలు చేసి పారిపోయాడు. ఒక నానుతాడు, చెవిదిద్దులు ఒక జత, ఒక ఉంగరం ఎత్తుకుపోయాడు. వీటి ఖరీదు సుమారు రూ.1.50 లక్షలు వరకు ఉంటుందని తనూజ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ లక్ష్మీ నరసింహమూర్తి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీంను కూడా పిలిపించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఫ్రీ హోల్డ్ భూములపై సమీక్ష

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో ఫ్రీహోల్డ్ భూముల రికార్డుల పరిశీలనను ఈనెలాఖరు నాటికి పూర్తి చేస్తామని కలెక్టర్ డీకె బాలాజీ తెలిపారు. సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి అమరావతి సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి ఫ్రీ హోల్డ్ భూములపై సమీక్షించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్ల స్థాయిలో ఉన్న 682ఎకరాలకు ఫ్రీ హోల్డ్ భూముల రికార్డుల పరిశీలన పూర్తయిందని తెలిపారు. కొన్ని సమస్యల కారణంగా ఆర్డీవోల స్థాయిలో ఉన్న 310 ఎకరాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. త్వరలో అవి కూడా పూర్తిచేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ, కలెక్టరేట్ భూవిభాగం సూపరింటెండెంట్ నెల్సన్ పాల్‌బాబు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

REAL ESTATE

FLAT FOR SALE

■ Poranki, Near Krishnaveni School, 4 BHK Luxury East Face Floor wise individual 2700 S.ft. flat, North East site, High quality, Top brands, Class location, Double Car Parking, APCRDA, SBI approved. ✆ 90635 88233, 76740 82458

■ పోరంకి, ప్రియ కంపెనీ ఎదురు రోడ్, శ్రీనివాస నగర్ నందు 2 BHK, 3 BHK ప్రీమియం ఫ్లాట్స్. Ready to Occupy. Decent location, High Quality Construction, Top Branded Materials. APCRDA, RERA, SBI approved. ✆ 76740 82458

■ 2 BHK - 39 Laks, 3 BHK - 58 Laks, ఫ్లాట్స్ at పెదే గేటెడ్ కమ్యూనిటీ నందు 1170 sft. & 1560 sft. ఈడ్పుగల్లు, విజయవాడ టు మచిలీపట్నం హైవేకు అతి సమీపంగా కలవు. ✆ 94944 76303, 98480 55344

■ 2 & 3 BHK Deluxe Flats, గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. ఆయ్యప్పనగర్, కానూరు, పోరంకి, తాడిగడపలలో 34 Lakhs onwards. M.P. Developers సంప్ర: 89856 50007

■ East Facing 3 BHK 1600 Sft Flat Near Venkayya Swamy Temple, Saipuram Colony Gollapudi. Ph: 9949884401, 9959142980

HOUSE FOR SALE

■ విజయవాడ గొల్లపూడిలో నెలకు 50,000/- రూ॥ అద్దెలు వచ్చు 250 చ॥గ॥లలో గ్రౌండ్ ఫ్లోరు కమర్షియల్ & 1st ఫ్లోర్ రెసిడెన్సీ గల బిల్డింగ్ అమ్మకం. ✆ 98487 83457

■ బందర్‌రోడ్, లబ్బీపేట, పైడయ్య వీధిలో, 300 గజాల స్థలంలో S/W కార్నర్ బిల్డింగ్ అమ్మకం. ✆ 99897 63003, 84999 46555

PLOT FOR SALE

■ ఆగిరిపల్లి (మం) ఈదనపల్లి, బొప్పరమెట్ల గన్నవరం (మం) బల్లిపర్రులో వరుసగా 150 చ॥గ॥ 111.6 చ.గ., 152 చ॥గజాలు అమ్మకం. Govt రేటుకే సంప్ర. ✆ 88976 25168 మాట్లాడుకోవచ్చు.

■ కంకిపాడు జోన్ ఈస్ట్ బైపాస్ కి అతి దగ్గరలో 50 ఎకరాల CRDA అప్రూవ్ లేఅవుట్‌లో installment పద్ధతిలో ప్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 83098 40727, 95028 44036

3 BHK Deluxe Duplex Villas
ఈడ్పుగల్లులో విజయవాడ To మచిలీపట్నం హైవేకి దగ్గరగా (350 మీటర్లు) 2000 Sft. నుండి 3500 Sft. లలో అమ్మకానికి కలవు. బ్యాంక్‌లోన్ సౌకర్యం.
94944 76303
98480 55344

TO-LET

■ తులసినగర్ 4వ లైను (నార్త్) సూర్య విద్యానికేతన్ స్కూల్ దగ్గర్లో అన్నపూర్ణ రెసిడెన్సి 4th ఫ్లోర్‌లో 2 BHK (1000 Sft) లిఫ్ట్, కార్ పార్కింగ్, జనరేటర్ తో అద్దెకు. సంప్ర॥ 94914 57975

■ 2 BHK Appartment Opp: Andhra Hospital, Ramamandiram Street, D. No: 29-2-52/5, Governorpet, VJA Rent : 17000/- ✆ 98480 27233

SERVICES

BUSINESS OFFER

■ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతి నెలా ఆదాయం కావాలా? మీ దుకాణంకి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతి నెలా 7000/–ఇస్తాము. Contact Numbers: 9948000371, 9948000373

■ లోన్ / ఫైనాన్స్ కావలెను. తాడికొండ, పెదపరిమి పొలంపై, లోన్ / ఫైనాన్స్ కావలెను. Contact only Financiers Ph: 9550579985.

WANTED

■ విజయవాడ, కృష్ణాజిల్లా, ఎన్.టి.ఆర్. జిల్లా పరిసర ప్రాంతాలలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా వర్క్ చేయుటకు యువతీ యువకులు కావలెను. (పార్ట్ or ఫుల్‌టైమ్) అర్హత : 10th ఆపైన ✆ 63046 46372

■ Wanted Receptionist for Reputed Dental Hospital, Asian Dental, M. G Road, Vijayawada with 4 year experience. Salary 20000/- Negotiable. Contact 9533076591

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ స్త్రీ మరియు పురుషులు కావలెను. ✆ 80085 45666, 99895 35178

■ Wanted Trainers for All Software / IT Courses & SAP All Modules. Required Hardware & Network Engineers. IQ Technologies, VJA ✆ 9292001292

■ NNG Realty Private Ltd., విజయవాడ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ నందు పనిచేయుటకు జనరల్ మేనేజర్, మేనేజర్, ఎగ్జిక్యూటివ్స్ మరియు డిజిటల్ మార్కెటింగ్ & టెలీకాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును ✆ 98856 64999

■ విజయవాడలో ఓమ్నీ అంబులెన్స్‌లు నడుపుటకు అనుభవంగల డ్రైవర్లు కావలెను జీతంతో పాటు కమీషన్ కూడా ఇవ్వబడును సంప్రదించవలసిన నెంబర్ ✆ 99519 44111

■ Walk-in-Interview లోకేష్ పౌల్ట్రీ ఫీడ్, నిడమానూరు, VJA యువకులు రెండు సంవత్సరముల ఇతర పరిశ్రమ అనుభవం 10th / Inter / ITI / Diploma any Trade or Drop outs. వెంటనే ఉద్యోగము నందు జాయిన్ అవుటకు వ్యక్తిగతంగా హాజరు కాగలరు. ESI, PF, Bonus, Leaves, Uniform సదుపాయము కలదు. సంప్ర ✆ 79816 80981

■ విజయవాడ మొగల్రాజపురంలోని స్కూల్ నందు అన్ని సబ్జెక్టులు బోధించుటకు మహిళా టీచర్లు, ట్యూటర్లు, అడ్మిషన్ ప్రమోటర్స్ కావలెను. ✆ 83330 54928, 83744 23963.

■ అనుభవం కలిగిన లేడీ DTP ఆపరేటర్స్ కావలెను & షాపులో పనిచేయుటకు కనీసం ఇంటర్ చదివిన లేడీ హెల్పర్స్ కావలెను. విజయవాడ. ✆ 94941 83434, 99482 34934

■ ఫ్రీ/పు టెలీకాలర్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ డిగ్రీ చదివిన వారు కావలెను. 15 రో. అన్ని కులాల వారికి తగిన సంబంధములు చూపించగల సంస్థ. ✆ 94401 57931, 94407 85888 (W)

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు హెల్పర్స్ కావలెను. సంప్రదించండి: ✆ 92464 60077

■ గోసాల, గంగూరు, తాడిగడప, కానూరు, MG రోడ్డు, మహానాడు రోడ్డు & కేసరపల్లి పరిసర ప్రాంతాల్లో డేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను డ్యూటీ: 12 గం. ✆ 96401 41999, 73860 12524.

■ శ్రీమంతుల ఇళ్ళలో పెద్దవారిని, పిల్లలను పేషెంట్లను 24/7 చూసుకొనుటకు వర్కర్స్ & ANM,GNMకావలెను. జీ:15k-18k భోజనము రూము ఉచితం.9154802910, 9154802913, 14

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. Qul:10th-డిగ్రీ, Sal:20k-30k మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 90306 12463

■ Wanted Staff Male and Female Office Assistent, DTP Operator, Office Incharge at Vijayawada. Contact ✆ 90302 03020

■ విజయవాడలో వచ్చిన AJ న్యూస్ ఛానల్ కార్యాలయంలో పనిచేయుటకు డిజైనర్స్, ఎడిటింగ్‌లో అనుభవం గలవారు కావలెను. ✆ 96033 98888.

■ Wanted Experienced Female Tele Caller work from home for Loans Sal + Incentives. Contact Cell: 90301 00111.

■ వాచ్‌మెన్ కావలెను. బాపట్ల జిల్లా, రేపల్లె దగ్గర విలేజిలో కళ్యాణమండపం నందు పనిచేయుటకు 40సం॥లు లోపు భార్యభర్తలు కావలెను. రూ.15,000/- నుండి రూ.17,000/- వేతనము ✆9849983681

■ శ్రీ శ్రీనిధి మ్యారేజ్ బ్యూరోలో జాబ్ బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్‌తో ఇంట్రస్టు గల మ్యారేజ్ అయిన లేడీస్ వెంటనే సంప్ర: తాడిగడప సెంటర్ బందరు రోడ్డు, ఇ-సేవా దగ్గరలో విజయవాడ. 9392124545

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీ: 18k. ఫోన్: 9640258899, 9640468899

■ ప్రముఖ హౌస్ కీపింగ్ సంస్థలో పని చేయుటకు అనుభవం గల ఫీల్డ్ ఆఫీసర్లు & మేనేజర్లు కావలెను. సంప్ర : 7671954016, 7995444426

■ హైదరాబాద్‌లో ప్రముఖ యూనివర్శిటీలో 200 మంది (Ex-Army) సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (జీతం: 8 Hrs. 19,500/- & 12 Hrs. 28,200/-, 4 సెలవులు + ఉచిత వసతి).ఫోన్: 9959433789

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో నర్సులు, కాంపౌండర్స్, వార్డ్ బాయ్స్, ఆయాలు, లేడి సూపర్‌వైజర్స్ భార్యభర్తలు కావలెను.Ph: 9391036931, 9246585901

■ డిజిటల్ ప్రింటర్స్ నందు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగము ఇవ్వబడును. హైదరాబాద్‌లో mim. Comp. నాలెడ్జ్ ఉండవలెను. పురుషులు మాత్రమే. Ph: 9989374446

■ కస్టమర్స్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు ఆయా, నర్సులు, వంటవారు,RMP& డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేల..ఫ్రీరూం+భోజనం.Hyd.9182280297



గమనిక